SOLAR | POWER **NTPC Ramagundam now generates 37.5 MW, aims for 100 MW**

# Mega floating solar plant in Peddapalli

DC CORRESPONDENT
PEDDAPALLI, DEC. 23

The National Thermal Power Corporation (NTPC) of Ramagundam on Thursday became the biggest producer of solar power from a floating plant with the commissioning of a 20 MW unit.

Together with the 17.5 MW commissioned on October 28, NTPC-Ramagundam in Peddapalli district now generates 37.5 MW of solar power from its floating plant. The plan is to generate 100 MW.

The project is unique in the sense that all electrical equipment including inverter, transformer and HT panel and SCADA are on floating ferrocement platforms. The anchoring of the system is through concrete blocks.



Blocks of NTPC Ramagundam floating solar power plant in Peddapalli district.

Fifteen out of 40 blocks of 2.5 MW each were made ready and charged for commercial operation. Each block consists of one floating platform and an array of approximately 11,200 solar modules.

The floating platform consists of one inverter, transformer, and a HT breaker. The solar modules are placed on floaters manufactured with HDPE (high density polyethylene) material.

The entire floating system is being anchored through special HMPE (high modulus polyethylene) rope by the dead weights placed in the balancing reservoir bed. The power is transmitted up to the existing switch yard through 33 KV underground cables.

Chief general manager Sunil Kumar (Ramagundam-Telangana) congratulated RE team for this unique achievement. General Manager (TS) P.K. Laad, General Manager (RE) Anil Kumar Vemula and other senior officials of NTPC were present during the occasion along with others.

# NTPC RAMAGUNDAM NOW HAS THE LARGEST FLOATING SOLAR PV STATION IN INDIA

Dr Srinivas Vooradi




Peddapalli, Dec 23: NTPC Ramagundam has declared, the second part capacity of 20 MW commercial with effect from the 22nd of December for its 100MW Floating Solar PV Project in addition to the 17.5 MW which has been in operation since the 28th October, 2021, according to a press note issued here on Thursday.

NTPC Ramagundam has now become the largest Floating Solar PV Station in India with a total 37.5 MW operating capacity.This project is unique in the sense that all the electrical equipment including inverter, transformer and HT panel and SCADA are also on floating ferro cement platforms. The anchoring of this system is bottom anchoring through dead weight concrete blocks. So far, 15out of 40 blocks of 2.5 MW each were made ready and charged for commercial operation.

Each block consists of one floating platform and an array of approx. 11,200 solar modules with each platform having one inverter, transformer, and a HT breaker. The solar modules are placed on floaters manufactured with HDPE (High Density Polyethylene) material. The total capacity of the floating Solar PV project is 100MW, further execution activities of the project are in full swing, the press note added.Chief General Manager of NTPC Ramagundam Sunil Kumar congratulated RE Team for the unique achievement. GM (TS) P K Laad, GM (RE) Anil Kumar Vemula and other senior officials of NTPC were present during the occasion.

# NTPC Ramagundam now has the largest Floating Solar PV Station in India




DR SRINIVAS VOORADI
SPECIAL CORRESPONDENT

Peddapalli, Dec 23: NTPC Ramagundam has declared, the second part capacity of 20 MW commercial with effect from the 22nd of December for its 100MW Floating Solar PV Project in addition to the 17.5 MW which has been in operation since the 28th October, 2021, according to a press note issued here on Thursday. NTPC Ramagundam has now become the largest Floating Solar PV Station in India with a total 37.5 MW operating capacity.This project is unique in the sense that all the electrical equipment including inverter, transformer and HT panel and SCADA are also on floating ferro cement platforms. The anchoring of this system is bottom anchoring through dead weight concrete blocks. So far, 15out of 40 blocks of 2.5 MW each were made ready and charged for commercial operation.Each block consists of one floating platform and an array of approx. 11,200 solar modules with each platform having one inverter.

HINDU DAYASHANKAR

HOME NEWS ENTERTAINMENT EDUCATION HEALTH SPORTS CRIME INTERVIEWS GALLE



News Telangana

# NTPC Ramagundam is now the largest Floating Solar PV Station in India with total 37.5 MW operating and declared commercial

http://www.hindudayashankar.com/news/ntpc-ramagundam-is-now-the-largest-floating-solar-pv-station-in-india-with-total-37-5-mw-operating-and-declared-commercial/

PEDDAPALLI: The NTPC Ramagundam has emerged as the country's largest floating solar power plant with the commissioning of 20 MWs of unit on Thursday making it a total of 37.5 MWs operating capacity of the proposed 100 MWs plant in its reservoir.

The NTPC had commissioned 17.5 MWs of floating solar power plant on its reservoir on October 28 this year. On Thursday, the NTPC had commissioned another 20 MWs of floating solar power plant to become the largest floating solar power unit in the country.

This project is unique in the sense that all the electrical equipment including inverter, transformer and HT panel and SCADA are also on floating Ferro cement platforms. The anchoring of this system is bottom anchoring through dead weight concrete blocks.

So far, 15 out of 40 blocks of 2.5 MW each were made ready and charged for commercial operation. Each block consists of one floating platform and an array of approximately 11,200 solar modules.

The floating platform consists of one Inverter, Transformer, and a HT breaker. The solar modules are placed on floaters manufactured with HDPE (High Density Polyethylene) material. The entire floating system is being anchored through special HMPE (High Modulus Polyethylene) rope to the dead weights placed in the balancing reservoir bed. The power is being evacuated up to the existing switch yard through 33KV underground cables. The Total Capacity of the floating Solar PV project is 100MW, further execution activities of the project are in full swing.

Mr Sunil Kumar, CGM (Ramagundam & Telangana) congratulated RE Team for this unique achievement. Mr P K Laad, GM (TS), Mr Anil Kumar Vemula, GM (RE) and other senior officials of NTPC were present during the occasion.

**Newspaper name**: Globalgreen News **Edition**: Web News **Date**: 24.12.2021

Globalgreen News

NALSAR UNIVERSITY OF LAW, HYDERABAD
NALSAR UNIVERSITY OF LAW,
Justice City, Shameerpet, Medchal - Malkajgiri Dist. Hyder
Phone : + 91 40-23498445/446 Fax : +
Website : www.cadl.nalsar.ac.in Mail : www.cadl



# NTPC Ramagundam Is Now The Largest Floating Solar PV Station In India With Total 37.5 MW Operating And Declared Commercial

By Globalgreen — On Dec 23, 2021 9:34 pm — 53 — 0 PSUS NEWS



NTPC Ramagundam is now the largest Floating Solar PV Station in India with total 37.5 MW operating and declared commercial

NTPC Ramagundam has declared, the second part capacity of 20 MW commercial with effect from 22.12.2021 for its 100MW Floating Solar PV Project. This is in addition to the 17.5 MW which is in operation since 28.10.21. With this NTPC Ramagundam is now the largest Floating Solar PV Station in India with total 37.5 MW operating capacity.

This project is unique in the sense that all the electrical equipment including inverter, transformer and HT panel and SCADA are also on floating ferro cement platforms. The anchoring of this system is bottom anchoring through dead weight concrete blocks. So far, 15out of 40 blocks of 2.5 MW each were made ready and charged for commercialoperation. Each block consists of one floating platform and an array of approx. 11,200 solar modules. Thefloating platform consists of one Inverter, Transformer, and a HT breaker. The solar modules are placed on floaters manufactured with HDPE (High Density Polyethylene) material.

The entire floating system is being anchored through special HMPE (High Modulus Polyethylene) rope to the dead weights placed in the balancing reservoir bed. The power is being evacuated up to the existing switch yard through 33KV underground cables. The Total Capacity of the floating Solar PV project is 100MW, further execution activities of the project are in full swing.

Shri. Sunil Kumar, CGM (Ramagundam & Telangana) congratulated RE Team for this unique achievement. Shri P K Laad,GM(TS), shri Anil Kumar Vemula, GM(RE)and other senior officials of NTPC were present during the occasion.

https://www.globalgreenews.com/2021/12/23/ntpc-ramagundam-is-now-the-largest-floating-solar-pv-station-in-india-with-total-37-5-mw-operating-and-declared-commercial/

# విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం

- అందుబాటులోకి 20 మెగావాట్ల ప్లాంట్
- దేశంలోనే అతిపెద్ద ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్
- చీఫ్ జనరల్ మేనేజర్ సునీల్‌కుమార్

జ్యోతినగర్: రామగుండంలోని ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ దేశంలోనే అతి పెద్దదని ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు చీఫ్ జనరల్ మేనేజర్ సునీల్‌కుమార్ అన్నారు. రిజర్వాయర్‌లో నిర్మిస్తున్న 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్‌లో రెండో దశ కింద 20 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని గురువారం విజయవంతంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అక్టోబర్ 28న మొదటిదశ 17.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించామని, ప్రస్తుతం 20 మెగావాట్ల ప్లాంట్ అందుబాటులోకొచ్చిందని పేర్కొన్నారు. ఇన్వర్టర్, ట్రాన్స్‌ఫార్మర్, హెచ్‌టీ ప్యానెల్ తోపాటు అన్ని ఎలక్ట్రికల్ పరికరాలు కూడా తేలియాడే ఫెర్రో సిమెంట్ ప్లాట్‌ఫారమ్‌పై ఉండటంతో ఈ ప్రాజెక్టు ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. 2.5 మెగావాట్ల 40 బ్లాకుల్లో 15 బ్లాక్‌లు సిద్ధంగా ఉన్నాయన్నారు. రెండోదశ విజయవంతంగా విద్యుత్ ఉత్పత్తిని పూర్తి చేసిన బృందాన్ని ఆయన అభినందించారు. మిగతా దశను కూడా దశలవారీగా సకాలంలో పూర్తి చేసి



రిజర్వాయర్‌లోని ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్



ప్లాంట్ పనులు చేస్తున్న కార్మికులు




సీజీఎంకు పుష్పగుచ్ఛం ఇస్తున్న జీఎం అనిల్‌కుమార్

విద్యుత్‌ను అందించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు పుష్పేంద్రకుమార్ లాడ్, అనిల్‌కుమార్ వేముల, ఎన్టీపీసీ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

As in pages-01 to 05

Newspaper name: Andhra Jyothi Edition: Peddapalli Date: 24.12.2021

ఎన్టీపీసీ ఫ్లోటింగ్ సోలార్ ప్లాంటులో

# మరో 20 మెగావాట్ల ఉత్పత్తి షురూ

- కొత్త యూనిట్‌కు కమర్షియల్ డిక్లరేషన్ - దేశంలోనే అతిపెద్ద ఫ్లోటింగ్ ప్రాజెక్టుగా ఘనత


ఎన్టీపీసీ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు



సోలార్ ప్లాంటు జీఎం అనిల్‌కుమార్‌ను అభినందిస్తున్న సీజీఎం సునిల్‌కుమార్

జ్యోతినగర్, డిసెంబరు 23 : రామగుండం ఎన్టీపీసీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో నిర్మిస్తున్న 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులోని 20 మెగావాట్ల యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తి గురువారం ప్రారంభమైంది. దీంతో దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్టుగా ఎన్టీపీసీ ఫ్లోటింగ్ సోలార్(నీటిలో తేలియాడే) విద్యుత్ ప్లాంటుగా ఘనత సాధించింది. 20 మెగావాట్ల యూనిట్‌కు సంబంధించి గురువారం ఎన్టీపీసీ యాజమాన్యం కమిర్షియల్ ఆపరేషన్ డిక్లేర్(సీవోడీ) ప్రకటించింది. గత అక్టోబర్ 28న ఈ ప్లాంటులో 17.5 మెగావాట్ల యూనిట్‌ను ప్రారంభించిన విషయం తెల్సిందే. ప్రస్తుతం 37.5 మెగావాట్ల స్థాపిత సామర్థ్యానికి ఎన్టీపీసీ ఫ్లోటింగ్ ప్లాంటు విస్తరించడంతో దేశంలోనే అతిపెద్ద ఫ్లోటింగ్ ప్రాజెక్టుగా గుర్తింపు లభించింది. మిగతా 62.5 మెగావాట్ల ప్లాంటును మరో రెండు, మూడు నెలల్లో పూర్తి చేసేందుకు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈసందర్భంగా రామగుండం ఎన్టీపీసీ సీజీఎం సునిల్‌కుమార్ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు జీఎం (రిన్యూవబుల్ ఎనర్జీ) వేముల అనిల్‌కుమార్‌ను, సిబ్బందిని అభినందించారు. ఈ ప్రాజెక్టును ఆధునిక టెక్నాలజీతో నిర్మించారు. ఈ ప్లంటులో అన్ని ఎలక్ట్రికల్ ఉపకరణాలు, ఇన్‌వర్టర్, ట్రాన్స్‌ఫార్మర్, హెచ్‌టీ ప్యానెల్, ఎస్‌సీఏడీఏలను ఫ్లోటింగ్ పెర్రో ప్లాట్ ఫాంలపైనే అమర్చడం విశేషం.

## 2020లో అంకురార్పణ..

ఎన్టీపీసీ రిజర్వాయర్‌లో నిర్మిస్తున్న దేశంలోనే అతిపెద్ద 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు నిర్మాణానానికి 2020లో శ్రీకారం చుట్టారు. అదే ఏడాది అక్టోబరు నాటికి తొలిదశ యూనిట్‌ను ప్రారంభించాలని భావించినప్పటికీ కోవిడ్ కారణంగా నిర్మాణ పనుల్లో జాప్యం జరిగింది. 2600 మెగావాట్ల రామగుండం ఎన్టీపీసీకి చెందిన బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. 450 ఎకరాల విస్తీర్ణంలో 430 కోట్ల రూపాయల వ్యయంతో 100మెగావాట్ల ప్లాంటును నెలకొల్పుతున్నారు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ బీహెచ్ఈఎల్ ఈప్రాజెక్టును నిర్మిస్తున్నది. తొలిదశలో పూర్తయిన 17.5మెగావాట్ల యూనిట్ పనులు పూర్తి కావడంతో గత అక్టోబర్ 28న ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించి కమర్షియల్ డిక్లరేషన్‌గా ప్రకటించారు. తాజాగా మరో 20 మెగావాట్ల యూనిట్‌ను గురువారం కమర్షియల్‌గా డిక్లేర్ చేశారు. మిగతా 62.5 మెగావాట్ల ప్లాంటు 2022 మార్చి నాటికి పూర్తిచేస్తారు. ప్రాజెక్టు పూర్తయితో 100 మెగావాట్ల సామర్థ్యంతో అతిపెద్ద ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టుగా గుర్తింపు లభించనుంది.

అయితే దేశంలోని ఇతర ప్రాంతాలలో 40,60 మెగావాట్ల సమార్థ్యంగల కొన్ని ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులు నిర్మిస్తున్నప్పటికీ అవి పూర్తికాలేదు. ఈ క్రమంలో 37.5 మెగావాట్ల సామర్థ్యానికి విస్తరించిన ఎన్టీపీసీ ఫ్లోటింగ్ సోలార్ ప్లాంటు దేశంలో అతి పెద్ద ప్రాజెక్టుగా నిలుస్తోంది.

As in pages-01 to 05

నమస్తే తెలంగాణ

- వావ్.. ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్



పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ రిజర్వాయర్‌లో ఎన్టీపీసీ ఏర్పాటు చేస్తున్న 100 మెగావాట్ల అతిపెద్ద ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ ఇది. గత అక్టోబర్‌లో 17.5 మెగావాట్లను ఉత్పత్తిలోకి తెచ్చిన ఎన్టీపీసీ, ఇప్పుడు 20 మె.వా.ను ఉత్పత్తి దశలోకి తీసుకువచ్చింది. గురువారం ఎన్టీపీసీ సీజీఎం సునీల్‌కుమార్ రిమోట్ ద్వారా విద్యుదుత్పత్తిని ప్రారంభించారు.

\- జ్యోతినగర్

ate : 24/12/2021 EditionName : Telangana PageNo : Page 08

నమస్తే తెలంగాణ

# ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్‌లో మరో 20 మెగావాట్ల విద్యుత్



సీజీఎంకు పుష్పగుచ్ఛం ఇస్తున్న జీఎం, అధికారులు

జ్యోతినగర్, డిసెంబర్ 23: రామగుండం ఎన్టీపీసీ రిజర్వాయర్‌లో ఎన్టీపీసీ చేపట్టిన 100మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ దేశంలోనే అతి పెద్ద ప్లాంట్. కరోనా నేపథ్యంలో పనులు కొంత ఆలస్యంగా జరిగినప్పటికీ నాలుగు నెలలుగా ఊపందుకోవడంతో యాజమాన్యం రెండో దఫాగా గురువారం 20మెగావాట్ల విద్యుదుత్పత్తిని ప్రారంభించింది. ఈ మేరకు ఎన్టీపీసీ సీజీఎం సునీల్‌కుమార్ కంట్రోల్ గదిలో రిమోట్ ద్వారా విద్యుదుత్పత్తిని ప్రారంభించారు. ఈ ప్లాంట్‌లో విద్యుదుత్పత్తికి పూర్తి స్థాయిలో అనుమతులు లభించడంతో మొదటగా గత అక్టోబర్ 28న 17.5మెగావాట్ల విద్యుత్‌ను ప్రారంభించింది. ప్లాంట్‌లో మొత్తం 37.5మెగావాట్ల విద్యుదుత్పత్తి కొనసాగుతున్నది. ప్రస్తుతానికి ఈ విద్యుత్‌ను కమర్షియల్ మార్కెట్‌లోకి ఆపరేషన్ విద్యుదుత్పత్తిగా సరఫరా చేస్తున్నారు. మిగతా 62.5మెగావాట్లను అతి త్వరలో రెండు దఫాలుగా ఉత్పత్తిలోకి రానున్నట్లు యాజమాన్యం పేర్కొంది. ప్లాంట్‌లో నిర్మించిన 40 బ్లాకుల్లో ఒక్కొక్కటి 2.5మెగావాట్ల సామర్థ్యం కలిగి ఉండగా, 7 బ్లాకల నుంచి క్రమపద్ధతిలో విద్యుదుత్పత్తిని ప్రారంభిస్తున్న యాజమాన్యం ఇప్పుడు రెండో దఫాగా 20మెగావాట్లకు శ్రీకారం చుట్టింది. ప్లాంట్‌లో 2.5మెగావాట్ల చొప్పున 40 బ్లాక్‌ల్లో ప్రస్తుతానికి 15బ్లాకుల్లో విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు పనులు పూర్తి దశలో ఉన్నట్లు ఎన్టీపీసీ పేర్కొంది. రెండో దఫాగా 20మెగావాట్ల విద్యుత్ జనరేషన్ సక్సెస్‌పై ఎన్టీపీసీ సీజీఎం ప్లాంట్ నిర్వహణ ఉన్నతాధికారులను అభినందించారు. ఇక్కడ ఎన్టీపీసీ సీజీఎంతో పాటు ఎన్టీపీసీ జీఎంలు పీకే లాల్, అనిల్‌కుమార్, ఉన్నతాధికారులున్నారు.

Date : 24/12/2021 EditionName : Peddapalli PageNo : Page 07

As in pages-01 to 05

ఈనాడు
epaper.eenadu.net

# 37.5 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి

**జ్యోతినగర్(రామగుండం), న్యూస్‌టుడే :** ఎన్టీపీసీ యాజమాన్యం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నీటిపై తేలియాడే సౌర విద్యుత్తు కేంద్రం గురువారం నాటికి 37.5 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యానికి చేరుకుంది. అక్టోబరు 28న మొదటి దశలో 17.5 మెగావాట్ల సామర్థ్యంతో విద్యుత్తు ఉత్పత్తిని ప్రారంభించింది. రెండో దశలో గురువారం అదనంగా మరో 20 మెగావాట్ల సామర్థ్యంతో ఉత్పత్తి దశలోకి తెచ్చారు. రామగుండం ఎన్టీపీసీ జలాశయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీజీఎం సునీల్‌కుమార్ అధికారికంగా కమర్షియల్ ఆపరేషన్‌ను ప్రకటించారు. నీటిపై తేలియాడే సౌర విద్యుత్తు కేంద్రంలో రూ. 423.62 కోట్లతో 40 బ్లాకుల్లో 100 మెగావాట్ల ఉత్పత్తి కేంద్రాన్ని నిర్మిస్తున్నారు. మొదటి దశలో 7 బ్లాకుల్లో విద్యుత్తు ఉత్పత్తి చేపట్టగా, తాజాగా రెండో దశలో 8 బ్లాక్‌లను సిద్ధం చేసి మరో 20 మెగావాట్లను అందుబాటులోకి తెచ్చారు. స్విచ్‌యార్డుకు 33 కేవీ భూగర్భ కేబుళ్ల ద్వారా అనుసంధానం చేసి ఉత్పత్తిని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎన్టీపీసీ జీఎంలు వీకే.లాడ్, అనిల్‌కుమార్, అదనపు జీఎం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఫిబ్రవరి చివరి వరకు పూర్తి స్థాయి 100 మెగావాట్లను అందుబాటులోకి తెచ్చేలా పనులు సాగుతున్నాయని సీజీఎం సునీల్‌కుమార్ పేర్కొన్నారు.



జీఎం అనిల్‌కుమార్‌ను అభినందిస్తున్న సీజీఎం సునీల్‌కుమార్

Date : 24/12/2021 EditionName : TELANGANA( PEDDAPALLE )

As in pages-01 to 05

**Newspaper name**: Telangana Kiranam & Velugu **Edition**: Peddapalli **Date**: 24.12.2021

# ఫ్లోటింగ్ సోలార్ ప్లాంటులో 20మెగా వాట్ల విద్యుత్

గోదావరిఖని (జ్యోతి నగర్) డిసెంబర్ 23 తెలంగాణ కిరణం

2 / 8




రామగుండం ఎన్టిపిసి రిజర్వాయర్లో ఎన్టిపిసి చేపట్టిన 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంటు రెండో దపగ గురువారం 20మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించింది. ఈ మేరకు ఎన్టీపీసీ సిజీఎం సునీల్ కుమార్ కంట్రోల్ గదిలో రిమోట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించారు. ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ లో విద్యుత్ ఉత్పత్తికి పూర్తి స్థాయిలో అనుమతులు లభించడంతో మొదటగా గత అక్టోబర్ 28న 17.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించిన ఎన్టీపీసీ ఇప్పుడు 20 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి దశలోకి తీసుకు వచ్చింది. దీంతో ప్లాంట్ లో మొత్తం 37.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది. ప్రస్తుతానికి ఈ విద్యుత్ కు కమర్షియల్ మార్కెట్లోకి ఆపరేషన్ విద్యుదుత్పత్తి గా సరఫరా చేస్తున్నారు. మిగతా 62.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి త్వరలో రెండు దఫాలుగా ఉత్పత్తిలో కి రానున్నట్లు యాజమాన్యం పేర్కొంది. అందుకు సంబంధించిన నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ప్లాంటులో 2.5 మెగావాట్ల చొప్పున ప్లాంట్ లో ఏర్పాటుచేసిన 40 బ్లాక్ లో ప్రస్తుతానికి 15 బ్లాకుల్లో విద్యుత్తును ఉత్పత్తి చేయుటకు పనులు పూర్తి దశలో ఉన్నట్లు ఎన్టీపీసీ పేర్కొంది.రెండో,దపగా 20 మెగావాట్ల విద్యుత్ జనరేషన్ సక్సెస్ పై ఎన్టిపిసి సీజీఎం ప్లాంట్ నిర్వహణ ఉన్నత అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ జీఎం లు పికే లాడ్, అనిల్ కుమార్, ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీలో మరో 20 మెగా వాట్ల

# సోలార్ పవర్ ప్రొడక్షన్ స్టార్ట్

**జ్యోతినగర్, వెలుగు:** రామగుండం ఎన్టీపీసీలో మరో 20 మెగావాట్ల సోలార్ పవర్ ప్రొడక్షన్‌ను ప్రాజెక్ట్‌సీజీఎం సునీల్‌కుమార్ గురువారం ప్రారంభించారు. 450 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఎన్టీపీసీ రిజర్వాయర్‌లో ఫ్లోటింగ్ ఫ్లాట్ ఫాం ద్వారా 100 మెగావాట్ల సోలార్‌కరెంట్ ఉత్పత్తి చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా ఇప్పటికే 17.5 మెగావాట్ల సోలార్ కరెంట్ ఉత్పత్తి చేస్తున్నారు. కొత్తగా ప్రారంభించిన వాటితో కలిపి మొత్తం 37.5 మెగావాట్ల సోలార్ కరెంట్ ఉత్పత్తి చేయనున్నట్లు సునీల్‌కుమార్ తెలిపారు. ఈ ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ ప్రాజెక్ట్‌ను బీహెచ్ఈఎల్ సంస్థ రూ.423.62 కోట్లతో నిర్మిస్తోంది.

V6 వెలుగు Fri, 24 December 2021 https://epaper.v6velugu.com/c/65155226

As in pages-01 to 05

# దేశంలోనే అతిపెద్ద ఫ్లోటింగ్ సోలార్ పీవీ స్టేషన్..

**గోదావరిఖని, డిసెంబర్ 23, (జనంసాక్షి) :** ఎన్టీపీసీ-రామగుండం 37.5మెగావాట్స్‌తో భారతదేశంలోనే అతిపెద్ద ఫ్లోటింగ్ సోలార్ పీవీ స్టేషన్ నిలిచింది. ఎన్టీపీసీ-రామగుండం 20మెగావాట్స్ వాణిజ్య రెండవ భాగ సామర్థ్యాన్ని ప్రకటించింది. 100మెగావాట్స్ ఫ్లోటింగ్ సోలార్ పీవీ ప్రాజెక్ట్‌కు అదనంగా 17.5 మెగావాట్ల నిర్మాణం జరిగింది. ఈ నెల 28వ తేదీ నుంచి ఎన్టీపీసీ-రామగుండం అతిపెద్ద ఫ్లోటింగ్ సోలార్ పీవీ స్టేషన్ నిలుస్తోంది. ఇన్వర్టర్, ట్రాన్స్‌ఫార్మర్‌తో సహా అన్ని ఎలక్ట్రికల్ పరికరాలు అనే కోణంలో ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకమైనది. హెచ్‌టి ప్యానెల్, స్కాడా కూడా ఫ్లోటింగ్ ఫెర్రో సిమెంట్ ప్లాట్‌ఫారమ్‌లపై ఉన్నాయి.




ఇప్పటి వరకు 2.5 మెగావాట్ల 40 బ్లాకుల్లో 15 బ్లాక్‌లు సిద్ధంగా వున్నాయి.వాణిజ్య కార్యకలాపాల కోసం వసూలు చేస్తోంది.ప్రతి బ్లాక్‌లో ఒక ఫ్లోటింగ్ ప్లాట్‌ఫారమ్.. సుమారుగా ఒక శ్రేణి ఉంటుంది. 11,200 సోలార్ మాడ్యూల్స్ ఫ్లోటింగ్ ప్లాట్‌ఫారమ్‌లో ఒక ఇన్వర్టర్, ట్రాన్స్‌ఫార్మర్. ఒక హెచ్‌టి బ్రేకర్ ఉంటాయి. సోలార్ మాడ్యూల్స్ ఉన్నాయి. హెచ్‌డీపీఈ (హై డెన్సిటీ పాలిథిలిన్) మెటీరియల్‌తో తయారు చేయబడిన ఫ్లోటర్‌లపై ఉంచారు. మొత్తం తేలియాడే చనిపోయిన వారికి ప్రత్యేక హెచ్‌ఎంపీఈ (హై మాడ్యులస్ పాలిథిలిన్) తాడు ద్వారా సిస్టమ్ లంగరు వేయబడుతోంది. బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ బెడ్‌లో ఉంచబడిన బరువులు. ఉన్న వరకు వి ద్యుత్‌ను తరలిస్తున్నారు.

33కేవీ భూగర్భ కేబుల్స్ ద్వారా యార్డును మార్చండి. తేలియాడే సోలార్ పీవీ ప్రాజెక్ట్ యొక్క మొత్తం కెపాసిటీ.100 మెగావాట్ల ప్రాజెక్ట్ యొక్క తదుపరి అమలు కార్యకలాపాలు పూర్తి స్వింగ్‌లో ఉన్నాయి. రామగుండం-ఎన్టీపీసీ-తెలంగాణ ప్రాజెక్టు సీజీఎం సునీల్ కుమార్ ఈ ప్రత్యేకత కోసం ఆర్ఈ టీమ్‌ను అభినందించారు. జీఎం(టీఎస్) పికె లాడ్, జీఎం(ఆర్ఈ)అనిల్‌కుమార్ వేముల, ఇతర సీనియర్ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

As in pages-01 to 05

**Newspaper name:** Eenadu **Edition:** Peddapalli **Date:** 24.12.2021

epaper.eenadu.net

# ఎట్టకేలకు బూడిద కాలుష్య పరీక్షలు

**అంతర్గాం, న్యూస్‌టుడే :** మండలంలోని కుందనపల్లి సమీప ఎన్టీపీసీ బూడిద చెరువుల నుంచి వెలువడుతున్న బూడిద కాలుష్యం కారణంగా తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని భూనిర్వాసిత ప్రజలు కొన్ని రోజులుగా ఆందోళన చేపడుతున్న విషయం విదితమే.. ఇటీవల జిల్లా పాలనాధికారిణి సంగీత సత్యనారాయణను కలిసి బూడిద కాలుష్యం నుంచి తమను కాపాడాలని మరోచోట పునరావాసం కల్పించాలని కోరారు. ఈ క్రమంలో గురువారం కాలుష్య నియంత్రణ మండలి స్థానిక అధికారులు కుందనపల్లి వద్ద బూడిద కాలుష్య పరీక్షలు నిర్వహించారు. యాష్‌పాండ్ నిర్వహణ కార్యాలయం వద్ద అంబియంట్ ఎయిర్ క్వాలిటీ మానిటర్ పరికరాన్ని బుధవారం ఉదయం 6 గంటలకు బిగించి గురువారం ఉదయం వరకు 24 గంటల వాయు కాలుష్య పరీక్షలు చేపట్టారు. జల కాలుష్య పరీక్షలకు గ్రామంలో శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం, మన్నెవాడ వద్ద చేతిపంపుల నీటి నమూనాలు సేకరించారు. వరంగల్ జోనల్ కార్యాలయం ల్యాబ్‌కు పరీక్ష నమూనాలు పంపించనున్నట్లు స్థానిక పీసీబీ ఈఈ రవిదాస్ తెలిపారు. 10-15 రోజుల్లో నివేదికలు వస్తాయని తెలిపారు. నివేదికల ఆధారంగా కాలుష్య నియంత్రణ చర్యలు చేపడుతామని చెప్పారు.



పరికరం ద్వారా వాయు కాలుష్య పరీక్షలు నిర్వహిస్తున్న అధికారి

Date : 24/12/2021 EditionName : TELANGANA( PEDDAPALLE ) PageNo :

Ash Pollution test conducted at Kundanapally ash pond. Kundanapally villagers complained to district collector regarding ash pollution

# Demand for coal set to rise in the next 3 years

24/12/21

COMMENTARY

G CHANDRASHEKHAR

As economies recover from the pandemic-inflicted shock of 2020 and 2021, global coal demand may well reach a new all-time high in the next two years.

The amount of electricity generated worldwide from coal is surging towards a new annual record in 2021, undermining efforts to reduce greenhouse gas emissions, laments the International Energy Agency (IEA).

At the same time, as the world's second largest consumer of the fossil energy source after China, India's coal demand is set to expand to 1,185 million tonnes (mt) by 2024, growing at an average annual rate of 3.9 per cent, IEA has forecast in its latest report Coal 2021.

After nearly 18 months of rather muted economic activity, robust growth is on the horizon for India. Demand for electricity is set to expand as activities reopen, incomes rise and households get connected to the grid and buy household electrical appliances.

Coal plays a significant role in the country's energy mix in the form of thermal power and accounts for 55 per cent of the country's energy needs.

Importantly, demand for electricity is expected to grow in power-intensive industrial activities such as manufacture of aluminium, steel, cement and so on. India's demand for metallurgical coal is bound to increase with increasing move towards blast furnace-basic oxygen furnace method for steel-making.

This will necessitate increased import of met coal for the steel sector. As per the current import policy, coal is kept under Open General License and consumers are free to import coal from the source of their choice as per their contractual prices on payment of applicable duty.

## Rising imports

India's coal import has risen from 191 mt in 2016-17 to a high of 249 mt in 2019-20; but declined to 215 mt in 2020-21 with drop in demand because of the pandemic-related restrictions.

Interestingly, huge investments – as much as $55 billion equal to the current value of over ₹4,00,000 crore – are expected to be made in coal gasification and liquefaction. The target is to have 100 mt capacity by 2030, according to the Coal Ministry.

Coal India Limited has envisaged a coal production programme of one billion tonne from CIL mines by the year 2023-24. In other words, the country is unlikely to reduce its dependence on coal consumption anytime soon, despite the need for it.

*The author is a policy commentator and commodities market specialist. Views are personal*

HINDU DAYASHANKAR





News Telangana

# Secretary (Ministry of Heavy Industries) and Director (Projects) visit NTPC Ramagundam

PEDDAPALLI: Union Ministry of Heavy Industry Secretary Arun Goel along with Director (projects) Ujjwal Kanti Bhattacharya visited NTPC Ramagundam on Wednesday and inspected the 100 MWs solar floating power project and the first phase of the 1600 MWs of Telangana power project. They were received by NTPC Regional Executive Director (South and western region-1) Munish Jauhari, NTPC Ramagundam Chief general manager Sunil Kumar and others. The NTPC officials explained about the solar floating power plant and the progress of the Telangana power station. They interacted with senior executive and officials of NTPC and BHEL on the occasion.

https://www.hindudayashankar.com/news/secretary-ministry-of-heavy-industries-and-director-projects-visit-ntpc-ramagundam/

ఈనాడు
epaper.eenadu.net

# సౌర విద్యుత్తు కేంద్రం పనులపై ఆరా

జ్యోతినగర్, న్యూస్‌టుడే: ఎన్టీపీసీ యాజమాన్యం జలాశయంపై నిర్మిస్తున్న నీటిపై తేలియాడే సౌర విద్యుత్తు కేంద్రం పనులను కేంద్ర భారీ పరిశ్రమల శాఖ కార్యదర్శి అరుణ్‌గోయల్, ప్రాజెక్టు డైరెక్టర్ కంతి భట్టాచార్య పరిశీలించారు. బుధవారం మధ్యాహ్నం 3.45 గంటలకు ఎన్టీపీసీ పీటీఎస్‌లోని క్రీడా మైదానానికి హెలీక్యాప్టర్ ద్వారా చేరుకున్నారు. దక్షిణ ప్రాంత కార్యనిర్వాహక సంచాలకులు(ఆర్ ఈడీ) మనీష్‌జహరి, రామగుండం సీజీఎం సునీల్‌కుమార్‌లు వారికి స్వాగతం పలికారు. సౌర విద్యుత్తు కేంద్రం నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఎన్టీపీసీ నిర్మిస్తున్న తెలంగాణ విద్యుత్తు ప్రాజెక్టుకు చేరుకొని 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి మొదటి యూనిట్‌లో



ఎన్టీపీసీ ఉన్నతాధికారులతో మాట్లాడుతున్న అరుణ్‌గోయల్ తదితరులు

నిర్మాణ పురోగతిని తెలుసుకున్నారు. వారివెంట జీఎంలు, ఉన్నతాధికారులు ఉన్నారు.

Date : 17/02/2022 EditionName : TELANGANA( PEDDAPALLE ) PageNo :

# ఎన్టీపీసీ రామగుండంను సందర్శించిన భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి

నవతెలంగాణ - గోదావరిఖని



ఎన్టీపీసీ రామగుండంను భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి, డైరెక్టర్ ప్రాజెక్ట్ అరుణ్ గోయల్, మరో కార్యదర్శి, ఐఎఎస్ అధికారి ఉజ్వల్ కాంతి భట్టాచార్య బుధవారం సందర్శించారు. ఎన్టీపీసీ రామగుండం హెలిప్యాడ్ వద్ద వారికి ఎన్టీపీసీ సౌత్ అండ్ వెస్టర్న్ రీజనల్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ మనీష్ జౌహరీ, ఎన్టీపీసీ రామగుండం సిజిఎం సునీల్ కుమార్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్, తెలంగాణ ప్లాంట్‌లోని 800 మెగావాట్ల రెండు యూనిట్ల పని తీరును సందర్శించి సమీక్షించారు. అనంతరం తెలంగాణ ప్రాజెక్ట్, రామగుండం ప్రాజెక్ట్ సీనియర్ అధికారులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్టీపీసీ, బిహెచ్‌ఈఎల్‌కు చెందిన జిఎంలు, సీనియర్ అధికారులున్నారు.

నవతెలంగాణ Thu, 17 February 2022 https://epaper.navatelangan

నమస్తే తెలంగాణ

# ఎన్టీపీసీకి కేంద్ర భారీ పరిశ్రమల కార్యదర్శి

జ్యోతినగర్, ఫిబ్రవరి 16: రామగుండం ఎన్టీపీసీ పర్యటనకు కేంద్ర భారీ పరిశ్రమల కార్యదర్శి అరుణ్ గోయెల్, ఎన్టీపీసీ ప్రాజెక్టు డైరెక్టర్ ఉజ్వల్ కాంతి భట్టాచార్యతో కలిసి బుధవారం విచ్చేశారు. ఎన్టీపీసీ రిజర్వాయర్‌లో చేపట్టిన 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంటును సందర్శించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న 1600మెగావాట్ల తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్లాంటును పరిశీలించి, పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ పరిపాలన భవనంలో ఉన్నతాధికారులతో తెలంగాణ ప్రాజెక్టు పురోగతి, ఫ్లోటింగ్ సోలార్ ప్లాంటు నిర్మాణ పనులపై సమీక్షా సమావేశం చేపట్టారు. అంతకుముందు కార్యదర్శికి టౌన్‌షిప్‌లోని హెలిప్యాడ్‌లో ఎన్టీపీసీ సదరన్ రీజియన్, వెస్టర్న్ 2 రీజియన్ ఈడీ మనీశ్ జౌహారి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఇక్కడ సీజీఎం సునీల్‌కుమార్, జీఎంలు, బీహెచ్‌ఈఎల్ డైరెక్టర్ తదితరులు ఉన్నారు.

Date : 17/02/2022 EditionName : Peddapalli PageNo : Page 02

As in page-01

**Newspaper name**: Vaartha & Telangana Kiranam **Edition**: Peddapalli **Date**: 17.02.2022

# రామగుండం ఎన్టీపీసీలో కేంద్ర భారీ పరిశ్రమల శాఖ కార్యదర్శి సందర్శన

జ్యోతినగర్, ప్రభాతవార్త.



ఎన్టీపీసీ రామగుండంలో కేంద్ర భారీ పరిశ్రమల శాఖ కార్యదర్శి అరుణ్ గోయల్, ఎన్టీపీసీ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ ఉజ్వల్ క్రాంతి భట్టాచార్యలు బుధవారం సందర్శించారు. వారు ప్రత్యేక హెలికాప్టర్‌లో ఎన్టీపీసీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ సౌత్ అండ్ వెస్ట్రన్ రీజనల్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ మునీష్ జౌహారీ, ఎన్టీపీసీ రామగుండం సిజీఎం సునీల్ కుమార్ వారికి స్వాగతం పలికారు. అనంతరం ఎన్టీపీసీ రామగుండం రిజర్వాయర్‌పై నిర్మిస్తున్న నీటిపై సోలార్ ఫ్లోటింగ్ పవర్ ప్లాంట్‌ను సందర్శించారు. ప్లాంట్ నుంచి జరుగుతున్న విద్యుత్ ఉత్పత్తి తీరుపై పరిశీలించారు. అనంతరం ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్ట్‌కు సంబంధించి మొదటి దశలో జరుగుతున్న 800 మెగవాట్లకు చెందిన రెండు విద్యుత్ యూనిట్ల నిర్మాణం పనులను కూడా వారు పరిశీలించారు. వీటితోపాటు ఎన్టీపీసీ రామగుండం 2600 మెగవాట్ల ప్లాంట్‌ను కూడా సందర్శించి పని తీరుపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎన్టీపీసీ, బిహెచ్‌ఈఎల్‌కు చెందిన జిఎంలు, సీనియర్ అధికారులున్నారు.

# ఎన్టీపీసీలో భారీ పరిశ్రమల కార్యదర్శి పర్యటన



**గోదావరిఖని (జ్యోతినగర్) ఫిబ్రవరి 16 తెలంగాణ కిరణం విలేఖరి:**రామగుండం ఎన్టిపిసి లో బుధవారం సాయంత్రం కేంద్ర భారీ పరిశ్రమల కార్యదర్శి అరుణ్ గోవింద్ పర్యటించారు. ఢిల్లీ నుంచి విచ్చేసిన ఆయన హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో ఎన్టీపీసీ ప్రాజెక్టు డైరెక్టర్ ఉజ్వల బట్ట శైర తో కలిసి ఎన్టీపీసీకి విచ్చేశారు. ఎన్టీపీసీ రిజర్వాయర్లో చేవడుతున్న 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ ను సందర్శించారు. అనంతరం 1600 మెగావాట్ల తెలంగాణ ప్రాజెక్టు నిర్మాణ పనులను పర్యవేక్షించారు. పరిశీలించి ప్రాజెక్ట్ పురోగతిపై ఉన్నత అధికారులతో ఏ డి ఎం బిల్డింగ్లో సమీక్ష సమావేశం నిర్వహించారు.అంతకుముదు భారీ పరిశ్రమల కార్యదర్శికి ఎన్టీపీసీ సదరన్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనీష్ జవహరి పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈయన వెంట స్థానిక సి జి ఎం సునీల్ కుమార్ తదితరులు ఉన్నారు.

As in page-01

ఆంధ్రజ్యోతి

# రామగుండం ఎన్‌టీపీసీని సందర్శించిన డైరెక్టర్

జ్యోతినగర్, ఫిబ్రవరి 16: రామగుండం ఎన్‌టీపీసీని డైరెక్టర్(ప్రాజెక్టు విజువల్స్) కాంతి భట్టాచార్య బుధవారం సందర్శించారు. డైరెక్టర్‌తో పాటు కేంద్ర ప్రభుత్వ భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ సెక్రెటరీ అరుణ్ గోయల్ ఎన్‌టీపీసీలో పర్యటించారు. మధ్యాహ్నం హైద్రాబాద్ నుంచి ఎన్‌టీపీసీకి చేరుకున్న డైరెక్టర్, పరిశ్రమల సెక్రెటరీలకు ఎన్‌టీపీసీ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎన్‌టీపీ సీ రిజర్వాయర్‌లో నిర్మిస్తున్న 100 మెగావాట్ల ప్రాజెక్టును పరిశీలించారు. ఇప్పటికే 40 మెగావాట్ల స్థాపిత సామర్థ్యంతో దేశంలోనే అతిపెద్ద ఫ్లోటింగ్ సోలార్‌గా గుర్తింపు పొందిన ఈప్రాజెక్టు విశేషాలను అడిగి తెలుసుకున్నారు. రానున్న రెండ నెలల్లో 100 మెగావాట్లకు విస్తరించేలా చేపట్టిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్‌టీపీసీ డైరెక్టర్ భట్టాచార్య వెంట రామగుండం చీఫ్ జనరల్ మేనేజర్‌తో పాటు ఇతర అధికారులు ఉన్నారు.



రిజర్వాయర్‌లో సోలార్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న డైరెక్టర్

# ఎన్టీపీసీ ప్రాజెక్ట్‌ను సందర్శించిన కేంద్ర భారీ పరిశ్రమల శాఖ కార్యదర్శి

మనతెలంగాణ/జ్యోతినగర్ : కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి అరుణ్ గోయల్‌తోపాటు ఎన్టీపీసీ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ ఉజ్వల్ క్రాంతి భట్టాచార్యులు సందర్శించారు. బుధవారం సా యంత్రం ప్రత్యేక హెలికాప్టర్‌లో ఎన్టీపీసీ రామగుండం చేరుకోగా సదరన్ రీజియన్ ఆర్ ఇడి ము నీష్ జౌహారీ స్వాగతం పలికారు. అనంతరం ఎన్టీపీసీ రామగుండం వద్ద దేశంలోనే మొట్టమొదటిసారిగా నూతనంగా నిర్మిస్తున్న నీటిపై తెలియాడే సోలార్ పలకల (ఫ్లోటింగ్ సోలార్) ప్లాంట్‌ను సందర్శించారు. ప్రస్తుతం మొదటి దశలో పూర్తి అయి 37 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన జరుగుతున్న తీరును తెలుసుకున్నారు. ఎన్టీపీసీకి చెందిన 400 ఎకరాల పరిధిలో గల రిజర్వాయర్ లో నిర్మించిన ప్రాజెక్ట్ పని తీరును అధికారులతో తెలుసుకున్నారు. అనంతరం ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్ట్ మొదటి దశ 800 మెగావాట్లకు చెందిన రెండు విద్యుత్ యూనిట్ల నిర్మాణం పనులను పరిశీలించారు. వీటితోపాటు ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి జరుపుతున్న 2600 మెగావాట్లకు చెందిన రామగుండం ప్రాజెక్ట్ పని తీరును అధికారులతో సమీక్షించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సిజిఎం సునీల్‌కుమార్‌తోపాటు పలు విభాగాల జిఎంలు, హెచ్ఆర్ అధికారులున్నారు.



మన కరీంనగర్ Thu, 17 February 2022
https://epaper.manatelangana.news/c

As in page-01

# కాంట్రాక్టు కార్మికుల చర్చలు సఫలం



చర్చల్లో ఎమ్మెల్యే చందర్, డిప్యూటీ లేబర్ కమిషనర్ శ్రీనివాస్

జ్యోతినగర్(రామగుండం): ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికుల 2018 ఒప్పందం అమలు జాప్యంపై జరిగిన చర్చలు సఫలం అయ్యాయని జేఏసీ సంఘాల నాయకులు వెల్లడించారు. బుధవారం ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్ మిలీనియం హాలులో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, డిప్యూటీ లేబర్ కమిషనర్ శ్రీనివాసులు, ఏఎల్‌సీ శ్రీనివాస్, జేఏసీ సంఘాల నాయకులు, ఎన్టీపీసీ అధికారులు, కాంట్రాక్టర్ల మధ్య చర్చలు జరిగాయి. ఐటీఐ ఉత్తీర్ణత పొందినవారికి ప్రమోషన్ పాలసీ, డిపెండెంట్ ఉద్యోగాల కల్పన అంశాలను అమలు చేస్తామని డిప్యూటీ లేబర్ కమిషనర్ సమక్షంలో మినిట్స్ ద్వారా హామీ ఇవ్వడం జరిగిందని నాయకులు తెలిపారు. చర్చల్లో మేయర్ అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, ఎన్టీపీసీ రామగుండం హెచ్‌ఆర్ అధికారులు, యూపీఎల్ అధికారులు, కాంట్రాక్టర్లు, జేఏసీ నాయకులు సీహెచ్ ఉపేందర్ చిలుక శంకర్, నాంసాని శంకర్, భూమయ్య, వడ్డేపల్లి రామచందర్, శ్రీనివాస్, రాధారపు రాజమల్లయ్య, లక్ష్మణ్, నాగభూషణం పాల్గొన్నారు.

**సత్యాగ్రహ దీక్షతో సమస్యలు పరిష్కారం**

ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన 2018 ఒప్పందం జాప్యాన్ని సత్యాగ్రహ దీక్ష ద్వారా పరిష్కరించడం జరిగిందని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. 2018లో కాంట్రాక్టు కార్మికులతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం డిపెండెంట్ ఎంప్లాయిూమెంట్ అమలు చేయాలని, వారసులు లేనివారు సూచించిన వారికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, సీనియర్ కార్మికులకు ప్రమోషన్ పాలసీ అమలు చేయాలని, 2017కు ముందు ఐటీఐ సర్టిఫికెట్లు సమర్పించిన వారికి ప్రమోషన్‌లో అవకాశం కల్పించాలని, మెడికల్ చెకప్ పేరిట కార్మికులను వేధింపులకు గురి చేయవద్దనే ప్రధాన డిమాండ్లకు ఎన్టీపీసీ యాజమాన్యంతో అంగీకారం కుదిరినట్లు ఆయన స్పష్టం చేశారు.

సాక్షి
SAKSHI TELUGU DAILY
Thu, 17 February 2022
https://epaper.sakshi.com/c/66297223

ఈనాడు
epaper.eenadu.net

# ఒప్పందం అమలు అంశాలపై చర్చల్లో పురోగతి

**జ్యోతినగర్, న్యూస్‌టుడే:** రామగుండం ఎన్టీపీసీలో ఒప్పంద కార్మికులకు 2018లో చేసుకున్న ఒప్పందం అమలు తీరుపై ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కార్మిక శాఖ అధికారులు, యాజమాన్యం, గుత్తేదార్లు, నాయకుల మధ్య బుధవారం నిర్వహించిన చర్చల్లో పురోగతి కనిపించింది. ఎన్టీపీసీ ఉద్యోగ వికాస కేంద్రంలో నిర్వహించిన చర్చల్లో సుదీర్ఘంగా ఒప్పంద అంశాలపై చర్చించారు. సీనియర్ కార్మికులతో పాటు ఐటీఐ పూర్తి చేసిన కార్మికులకు పదోన్నతులు ఇవ్వటానికి గుత్తేదార్లు, యాజమాన్యం అంగీకరించింది. ఇందులో భాగంగా 15 రోజుల్లో కమిటీని వేసి మార్చి 16 లోగా ప్రక్రియ పూర్తి చేయడానికి అంగీకరించారు. చర్చల్లో ఎమ్మెల్యే చందర్, మేయర్ డా.అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, కేంద్ర డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ శ్రీనివాసులు, కేంద్ర సహాయ లేబర్ కమిషనర్ శ్రీనివాస్, కార్మిక సంఘాల నాయకులు చిలుక శంకర్, నాంసాని శంకర్, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



చర్చల్లో పాల్గొన్న అధికారులు, ఎమ్మెల్యే, నాయకులు

Date : 17/02/2022 EditionName : TELANGANA

Agreement signed between NTPC Management and ALC & DLC

**Newspaper name**: Namasthe Telangana & Telangana Kiranam **Edition**: Peddapalli **Date**: 17.02.2022

నమస్తే తెలంగాణ

# నెల రోజుల్లో డిమాండ్ల అమలు

• ఎన్టీపీసీలో కాంట్రాక్ట్ కార్మికులతో యాజమాన్యం చర్చలు • హాజరైన కార్మిక శాఖ అధికారులు, ఎమ్మెల్యే, నేతలు

జ్యోతినగర్, ఫిబ్రవరి 16: ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుల అగ్రిమెంట్‌లోని పెండింగ్ డిమాండ్లపై ఈడీసీ మిలీనియం హాల్‌లో ఎన్టీపీసీ యాజమాన్యానికి జేఏసీ సంఘాల మధ్య చర్చలు బుధవారం నిర్వహించారు. సెంట్రల్ డిప్యూటీ లేబర్ కమిషనర్ శ్రీనివాస్, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సమక్షంలో జరిగిన చర్చల్లో యాజమాన్యం డిమాండ్ల సాధనకు కమిటీ ఏర్పాటుతో నెల రోజుల వ్యవధిలో అగ్రిమెంట్‌ను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఐటీఐ కార్మికులకు ప్రమోషన్, సీనియర్ కార్మికులకు ప్రమోషన్లు, వారసత్వ ఉద్యోగాల అమలుకు యాజమాన్యం అంగీకరించింది. ఇక్కడ మేయర్ అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, ఎన్టీపీసీ ఏజీఎం



అధికారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

హెచ్ఆర్ విజయలక్ష్మి, అధికారులు డీఎస్ కుమార్, సుదర్శన్‌బాబు, ఏఎల్‌సీ శ్రీనివాస్, కాంట్రాక్టర్లు ఏబీసీ రెడ్డి, సోమిరెడ్డి, రాధా కిషన్‌రావు, జేఏసీ నాయకులు నాంసాని శంకర్, చిలుక శంకర్, గీట్ల లక్ష్మారెడ్డి, బుచ్చన్న, ఈ భూమయ్య, సీహెచ్ ఉపేందర్, డీ సత్యం, వడ్డేపల్లి రాంచందర్, టీ శ్రీనివాస్, ఆర్ రాజమల్లయ్య, లక్ష్మణ్, నాగభూషణం, సీహెచ్ సత్యం, ఏ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**అందరి విజయం**

ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై జరిగిన చర్చలు సఫలం కార్మికుల అందరి విజయమని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పేర్కొన్నారు. చర్చల అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. కార్మిక సమస్యలపై కార్మిక సంఘాల జేఏసీ నాయకుల సహకారంతో తాను చేపట్టిన సత్యాగ్రహ దీక్ష ఫలించిందని పేర్కొన్నారు. 2018లో చేసుకున్న ఒప్పందంలోని అన్ని అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గత శుక్రవారం ఎన్టీపీసీ లేబర్‌గేట్ వద్ద చేపట్టిన సత్యాగ్రహ దీక్షతోనే డిప్యూటీ లేబర్ కమిషనర్ సమక్షంలో జరిగిన చర్చల్లో యాజమాన్యం దిగి వచ్చిందని తెలిపారు. సహకరించిన కార్మిక శాఖ అధికారులకు ఎమ్మెల్యే చందర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

Date : 17/02/2022 EditionName : Peddapalli PageNo : Page 07

# 2018 అగ్రిమెంటు అమలుకై నెల రోజుల గడువు

గోదావరిఖని (జ్యోతి నగర్) ఫిబ్రవరి 16 తెలంగాణ కిరణం విలేఖరి: ఎన్టిపిసి రామగుండం సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం గత కొన్ని రోజులుగా ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా బుధవారం రోజు డిప్యూటీ లేబర్ కమిషనర్ సమక్షంలో ఈ డి సి హాల్, టి టి ఎస్ లో చర్చలు జరిగాయి. అందులో గౌరవ ఎమ్మెల్యే శ్రీ కోరుకంటి చందర్ , రామగుండం కార్పొరేషన్



మేయర్ శ్రీ బంగి అనిల్ కుమార్ , డిప్యూటీ మేయర్ ఎన్ అభిషేక్ రావు , ఎన్టీపీసీ యాజమాన్యం తరపున హెచ్ ఆర్ అధికారులు, యూపీఎల్ అధికారులు, కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. గతంలో చేసుకున్న అగ్రిమెంట్ లో భాగంగా ఎన్టీపీసీ యాజమాన్యం కమిటీ వేసి నెల రోజులలోపు తేదీ 16/03/22 వరకు అగ్రిమెంట్ ను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని, ఐటిఐ చేసిన కార్మికులకు ప్రమోషన్ పాలసీ, సీనియర్ కార్మికులకు ప్రమోషన్ పాలసీ, డిపెండెంట్ ఉద్యోగాలూ అమలు చేస్తామని యజమాన్యం డిప్యూటీ లేబర్ కమిషనర్ సమక్షంలో మినిట్స్ ద్వారా హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో జేఏసి సంఘాల నాయకులు సీఐటీయూ నాయకులు నాంసాని శంకర్, గీట్ల లక్ష్మారెడ్డి, ఐఎఫ్టీయూ నాయకులు చిలుక శంకర్, బుచ్చన్న, టిఆర్ఎస్ నాయకులు ఈ భూమయ్య, హెచ్ ఎం ఎస్ నాయకులు సిహెచ్ ఉపేందర్, డీ సత్యం, బి ఎం ఎస్ నాయకులు వడ్డేపల్లి రామచందర్, టి శ్రీనివాస్, గోదావరి యూనియన్ నాయకులు ఆర్ రాజమల్లయ్య, ఏఐటీయూసీ నాయకులు ఆర్ లక్ష్మణ్, ఐఎఫ్టియు నాయకులు నాగభూషణం, టిఆర్ఎస్ నాయకులు సిహెచ్ సత్యం, టిఎన్టీయూసీ నాయకులు ఏ శ్రీనివాస్, పాల్గొ న్నారు.

As in page-05

Newspaper name: Vaartha & Nava Telangana Edition: Peddapalli Date: 17.02.2022

# ఎన్నాళ్లకెన్నాళ్లకు...

- కార్మిక సంఘాల జెఎసి పోరాటాలు...
- రామగుండం ఎమ్మెల్యే 'కోరుకంటి' సత్యాగ్రహ దీక్ష
- ఎట్టకేళకు చర్చలకు దిగి వచ్చిన ఎన్టీపీసీ యాజమాన్యం
- కార్మిక శాఖ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన చర్చలు సఫలం
- ఎమ్మెల్యే, జెఎసి సమక్షంలో కార్మికుల డిమాండ్లన్ని ఆమోదం
- కాంట్రాక్టు కార్మికుల కుటుంబాల్లో హర్షం



జ్యోతినగర్, ప్రభాతవార్త.

35 ఏండ్లు... 5వేల మంది కార్మికులు... ఏళ్ల కాలంగా అమలుకు నోచుకోని ఒప్పంద హామీలు... ఏళ్లు గడిచిపోయాయి. మొక్కవోని ధైర్యంతో కార్మిక సంఘాల జెఎసి పోరాటాలు... రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి సత్యాగ్రహ దీక్ష ఫలితమో... ఎట్టకేళకు ఎన్టీపీసీ యాజమాన్యం దిగివచ్చింది. కాంట్రాక్టు కార్మికుల ఒప్పంద హామీలపై చర్చలకు కూర్చొంది. కార్మిక శాఖ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన చర్చలు సఫలం అయ్యాయి. ఎన్టీపీసీ యాజమాన్యం కార్మికులతో చేసుకున్న ఒప్పంద హామీలకు ఆమోదం తెలిపింది. దీంతో కార్మిక వర్గాల్లో హర్షాతిరేకాలు వెల్లువెత్తాయి. బుధవారం రామగుండం ఎన్టీపీసీ టిటిఎస్‌లోని డిసి హాల్‌లో డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్ లేబర్ కమీషనర్ శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికుల ఒప్పంద హామీలపై చర్చలు నిర్వహించారు. చర్చలకు ఎన్టీపీసీ డిజిఎం డిఎస్ కుమార్ (హెచ్ఆర్), సీనియర్ మెనేజర్ సుదర్శన్ బాబు, యుపిఎల్ కాంట్రాక్టర్లు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, రామగుండం కార్పొరేషన్ మేయర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్మిక జెఎసి, తదితరులు హాజరయ్యారు. గతంలో కాంట్రాక్టు కార్మికులతో ఎన్టీపీసీ యాజమాన్యం చేసుకున్న ఒప్పందాలపై చర్చ జరిగింది. పలు అంశాలపై లోతుగా చర్చించారు. చర్చల్లో పాల్గొన్న పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కార్మికులతో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం ఐటిఐ చేసిన కార్మికులకు ప్రమోషన్, సీనియర్ కార్మికులకు ఉద్యోగోన్నతి, డిపెండెంట్ ఉద్యోగాలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి ఇబ్బందుల్లేకుండా హామీలన్ని నెరవేర్చాలని కోరారు. కార్మికులతో చేసుకున్న అగ్రిమెంట్‌లో భాగంగా ఎన్టీపీసీ యాజమాన్యం ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని, నెల రోజుల్లోగా (వచ్చే నెల 16 వరకు) అగ్రిమెంట్‌ను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని చర్చలకు హాజరైన అధికారులు చెప్పారు. అంతేగాకుండా కార్మిక శాఖ అధికారుల సమక్షంలో మినిట్స్ ద్వారా హామీ ఇచ్చారు. సమావేశంలో జెఎసి సంఘాల నాయకులు నాంసాని శంకర్, గట్ల లక్ష్మారెడ్డి (సిఐటీయు), చిలుక శంకర్, బుచ్చన్న, నాగభూషణం (ఐఎఫ్‌టీయు), భూమయ్య, సిహెచ్.సత్యం (టిఆర్ఎస్), సిహెచ్.ఉపేందర్, డి.సత్యం (హెచ్ఎంఎస్), వడ్డెపల్లి రాంచందర్ టి.శ్రీనివాస్ (బిఎంఎస్), ఆర్.రాజమల్లయ్య (గోదావరి), ఆర్.లక్ష్మణ్ (ఎఐటీయుసి), ఎ.శ్రీనివాస్ (టిఎన్‌టీయుసి) తదితరులు పాల్గొన్నారు. కాగా, ఎన్నాళ్లకెన్నాళ్లకు ఒప్పంద హామీలకు మోక్షం వచ్చిందని, సమస్యలకు పరిష్కారం దొరికిందనే ఆనందంలో కార్మిక కుటుంబాలున్నాయి.

# ఫలించిన ఎమ్మెల్యే సత్యాగ్రహ దీక్ష

## న్యాయమైన డిమాండ్లకు ఎన్టీపీసీ యాజమాన్యం అంగీకారం

### ఇది కార్మికుల సమిష్టి విజయం: ఎమ్మెల్యే చందర్

నవతెలంగాణ - గోదావరిఖని



ఒప్పంద పత్రం అందజేస్తున్న దృశ్యం

కాంట్రాక్టు కార్మికులు, కార్మిక సంఘాల జెఏసి సహకారంతో తాను చేపట్టిన సత్యాగ్రహ దీక్ష ఫలించిందని, కార్మికుల న్యాయమైన డిమాండ్లకు ఎన్టీపీసీ యాజమాన్యం అంగీకరించిందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హర్షం వ్యక్తంచేశారు. బుధవారం ఎన్టీపీసీ మిలీనియం హాల్‌లో జరిగిన చర్చల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంట్రాక్టు కార్మికులు, జేఏసీ సహకారంతో తాను చేసిన సత్యాగ్రహదీక్షతో డిమాండ్లన్నీ అమలు చేయడానికి ఎన్టీపీసీ యాజమాన్యం అంగీకరించినట్లు తెలిపారు. 2018లో కాంట్రాక్టు కార్మికులతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ అమలు చేయాలని, వారసులు లేనివారు సూచించిన వారికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, సీనియర్ కార్మికులకు ప్రమోషన్ పాలసీ అమలు చేయాలని, 2017కు ముందు ఐటీఐ సర్టిఫికెట్లు సమర్పించిన వారికి ప్రమోషన్‌లో అవకాశం కల్పించాలని, మెడికల్ చెకప్ పేరిట కార్మికులను వేధింపులకు గురిచేయవద్దనే ప్రధాన డిమాండ్లకు ఎన్టీపీసీ యాజమాన్యంతో అంగీకారం కుదిరినట్లు ఎమ్మెల్యే చందర్ తెలిపారు. ఇది కార్మికుల, కార్మిక సంఘాల సమిష్టి విజయమని అన్నారు.

నవతెలంగాణ Thu, 17 February 2022 https://epaper.navatelangana

As in page-05

Paper Clipping NTPC-Ramagundam Page-08
Newspaper name: Telangana Kiranam Edition: Peddapalli Date: 17.02.2022

# ఫలించిన ఎమ్మెల్యే కోరుకంటి "సత్యాగ్రహ దీక్ష"

- డిఎల్సి, ఏఎల్సి సమక్షంలో చర్చలు
- దిగివచ్చిన ఎన్టీపీసీ యాజమాన్యం
- ఇది కార్మికుల సమిష్టి విజయం
- ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని (జ్యోతినగర్) ఫిబ్రవరి 16 తెలంగాణ కిరణం విలేఖరి:** కాంట్రాక్టు కార్మికులు, కార్మిక సంఘాల జెఏసి సహకారంతో తాను చేపట్టిన సత్యాగ్రహ దీక్ష ఫలించిందని, కార్మికుల న్యాయమైన డిమాండ్లను ఎన్టీపీసీ యాజమాన్యం అంగీకరించిందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హర్షం వ్యక్తం చేశారు. ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికులకు 2018లో చేసుకున్న ఒప్పందంలోని అన్ని అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గత శుక్రవారం ఎన్టిపిసి లేబర్ గేటు ఎదుట సత్యాగ్రహ దీక్ష చేసిన విషయం విదితమే. ఆ నేపథ్యంలో బుధవారం ఎన్టీపీసీ మిలీనియం హాల్లో డిప్యూటీ లేబర్ కమిషనర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ శ్రీనివాస్ సమక్షంలో యాజమాన్యంతో జరిగిన చర్చల్లో ఎన్టీపీసీ యాజమాన్యం దిగిరాక తప్పలేదు. చర్చల అనంతరం ఎమ్మెల్యే చందర్ మీడియాతో మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులు, జేఏసి సహకారంతో తాను చేసిన సత్యాగ్రహదీక్షలో డిమాండ్లన్నీ అమలు చేయడానికి ఎన్టీపీసీ యాజమాన్యం అంగీకరించినట్లు తెలిపారు. 2018లో కాంట్రాక్టు కార్మికులతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ అమలు చేయాలని, వారసులు లేనివారు సూచించిన వారికి ఉద్యోగఅవకాశం కల్పించాలని, సీనియర్ కార్మికులకు ప్రమోషన్ పాలసీ అమలు చేయాలని, 2017కు ముందు ఐటిఐ సర్టిఫికెట్లు సమర్పించిన వారికి ప్రమోషన్ లో అవకాశం కల్పించాలని, మెడికల్ చెకప్ పేరిట కార్మికులను వేధింపులకు గురి చేయవద్దనే ప్రధాన డిమాండ్లకు ఎన్టీపీసీ యాజమాన్యంతో అంగీకారం కుదిరినట్లు ఎమ్మెల్యే చందర్ పేర్కొన్నారు. ఇది కార్మికుల, కార్మిక సంఘాల సమిష్టి విజయమని, మున్ముందు కూడా ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికులకు ఎలాంటి సమస్య ఎదురైనా తాను ముందుండి పోరాడడానికి సిద్ధమని అన్నారు.

కార్మికుల న్యాయమైన సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, మెరుగైన ఒప్పందం కుదరడానికి సహకరించిన డిఎల్సి, ఏఎల్సి కి కృతజ్ఞతలు తెలిపారు.కా ఈ కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, వివిధ సంఘాల జేఏసీ నాయకులు ఇజ్జగిరి భూమయ్య, సిహెచ్.ఉపేందర్, డి.సత్యం,ఆర్.లక్ష్మణ్, శ్రీనివాస్, వద్దేపల్లి రాం చందర్, నాంసాని శంకర్, లక్ష్మారెడ్డి, చిలుక శంకర్, నాగభూషణం, ఆర్.రాజ మల్లయ్య, సిహెచ్.సత్యం తదితరులు పాల్గొన్నారు.

As in page-05

